# వనజీరావన

## —గంటి రమాదేవి

కృష్ణశర్మ నవ్వుతూ చూశాడు భార్యవైపు.

"పాయసం ఇంకొంచెం వడ్డించమంటారా?" మాధురి అడిగింది.

"చిక్కటి పాయసం, తియ్యటి కిస్‌మిస్, కమ్మని జీడిపప్పు— వీటికి తోడు మరో తీపి... మొహంమెత్తుతోంది..." కృష్ణశర్మ అన్నాడు.

"ట్రైయిన్ టైమవుతోంది..." మాధురి గుర్తు చేసింది.

"అవును వైజాగ్ డౌన్‌కి వెళ్ళాలి. మళ్ళీ రెండు రోజులవరకు, చెర్రీ పండులాటి ఈ పెదాల్ని, చిగురాకుల మధ్యనుండి నేలకు జారే ఈ చంద్రకిరణాన్ని, ఈ పూల తీగని వదిలివుండాలి..."

"యూనిఫాం తీసివుంచాను. బూట్లు పాలీష్ చేయించి తెప్పించాను".

"సరే మధూ... నేనొక ప్రశ్న వేస్తాను. జవాబు చెప్పు..."

**అసహ్యంతో, జుగుప్సతో ఎందుకీ శరీరం! ఇది ఇలాగే శిధిలమవనీ... చిక్కి శల్యమవనీ.. జీర్ణించిపోనీ... అప్పుడే ఆలోచన వచ్చింది కృష్ణశర్మకు. టేబులు మీద పండ్లు కోసే కత్తి! అదే ఈ సమస్యకు పరిష్కారం!**

"నా వల్ల కాదు..."

"ముందు విను..."

"ఒకటొకటిగా వలువలొలిచేటప్పుడు సంభ్రమంగా అనుభూతి పొందే వాడెవడు?..." ఆలోచనలో పడ్డ మాధురి కృష్ణశర్మకు ఎంతో అందంగా కనపడింది.

అరవిచ్చుకున్న పెదాల వెనుక తెల్లటి మల్లెపూలు, కదులుతున్న తుమ్మెదలవంటి చూపు, గాలికి కదిలే సొగసైన జుట్టు, ఆ జుట్టు యొక్క సింగారం...

కృష్ణశర్మ హృదయం పులకించింది.

కొంటెగా అంది, మాధురి.

"ఇంకెవరు... చాకలాడు. ఈ బట్టలన్నీ నేను తాకాలి కదా అని బాధపడుతూ అలా ఫీలవుతాడు..."

చిన్నబుచ్చుకున్నాడు కృష్ణశర్మ.

"సరే! ఉల్లిపాయకు, ఊర్వశిలాటి ప్రేయసికి గల తేడా ఏమిటి?..."

మాధురి మొఖం చిట్లించి అంది.

"ఇలా అయితే మీ విశాఖ డౌన్ ఆగకుండా వెళ్ళిపోతుంది..."

"చెప్పు..."

కొన్ని క్షణాలాలోచించి అంది మాధురి.

"బజార్లో ఉల్లిపాయ ఇంటకి తీసుకొచ్చి కోస్తే ఏడిపిస్తుంది. ఊర్వశిని బజారుకు తీసుకెడితే ఏడిపిస్తుంది. అన్నీ కొనిపించి..."

"ఛ... ఛ అదికాదు. కట్టుకున్న పట్టుబట్ట బూడతీసి, శూన్యం చేసి ఏడిపిస్తుంది ఉల్లిపాయ... వెయ్యి వెయ్యి నివ్వక ఏడిపిస్తుంది ఊర్వశి..."

కృష్ణశర్మ తృప్తిగా మాధురిని చూశాడు. మాధురి తన ఇంటి కొచ్చి రెండు నెలలు దాటుతోంది. ఈ రెండు నెలలూ, ఉదయకాలపు గాలిలో కలిసి, వ్యాపించే కోయిల పాటల్లా, తొలకరి జల్లుల్లా, సెలయేటి కెరటాల్లోపడి ప్రవహించే అడవి పూలల్లా, వేణువు నుండి వెలువడే మధుర గానంలా సాగిపోయాయి.

తలుపు తీసుకుని బయట పడగానే మాధురి తలుపు మూసుకుంది.

"పిచ్చి మాలోకం. ఎప్పుడూ ఏదో చెబుతూ వుంటాడు" అనుకుంది...

కృష్ణశర్మ మల్లెపూవయితే, సురకత్తిలాటి మొగలి పువ్వు మాధురి.

మేడమీదనుంచి క్రిందికి చూసింది మాధురి.

క్రిందనుండి కృష్ణశర్మ తలపైకెత్తి భార్యకేసి చూశాడు.

"మాధురీ... ఈ రెండు రోజులూ, నీకేదైనా అవసరముంటే, అవధాని చేత చేయించుకో..."

"అలాగే— ఈ టికెట్ ఎగ్జామినర్ వుద్యోగం మానేసి ఆఫీసులో చూసుకోకూడదూ..."

నవ్వుతూ అన్న మాధురి మనసులో వున్న నిజమైన ఊహ గ్రహిస్తే కృష్ణశర్మ అక్కడికక్కడే కాలి, కరిగి, మసి అయిపోయి వుండేవాడు.

అతనికి తెలియని భయంకరమైన నిజం. మాధురి తమలపాకులా కనుపించే శూలం! మధురంగా, మేలిమి బంగారం రంగులో మెరిసే చూతఫలంలా కనపడే విషఫలం.

కృష్ణశర్మ భావుకుడు. సున్నితమైన భావం చమత్కారం, మంద్రంగా సాగే గీతం, సంగీతం, అంటే ఇష్టం.

మాధురికి ఇవంటే తలనొప్పి, ఆకలేస్తే పచ్చి వెచ్చటి నెత్తురు తాగే మృగయలో వినోదం చూపే జంతువు.

తన నైజాన్ని చక్కగా కప్పి పుచ్చుకోగలుగుతోంది— ఈ ఆరనై రోజుల స్వల్ప సమయంలో.

* * *

వైజాగ్ రైలులో అలిసిసొలిసి తిరిగి వచ్చాడు కృష్ణశర్మ. ఆలోచనలలో మునిగి తేలుతూ వస్తున్న కృష్ణశర్మ హఠాత్తుగా ఆగాడు. స్థాణువులా నిలబడ్డాడు.

మాధురి బాల్కనీలో నిలబడి ఉంది.

ప్రక్కనే అవధాని... మాటల్లో లీనమయి పోయారు.

అవధాని... అతి సామాన్యంగా కనపడే అవధాని.

ఇనుప దూలంలా గట్టిగా క్రూడ్‌గా కనపడే అవధాని.

మాధురి ప్రక్కన నిలబడ్డ అవధాని, కలభాషిణి ముందు రాక్షసుడిలా, సోఫియా లారెన్ ముందు చింపాజీలా కనపడ్డారు.

చివుక్కున గుండెలో ఒక నరం లాగింది.

మాధరి తన స్వంతం...

అవధానితో మాధురికి మాటలేమిటి?

ఇంట్లోకి అడుగుబెట్టాడు కృష్ణశర్మ...

టై తీసేసి, బూట్లు విప్పి, నీరసంగా కుర్చీలో కూర్చున్నాడు.

మాధురి వచ్చి పలకరించలేదు.

వంటిట్లోకి వెళ్ళి చూశాడు. లేదు పడక గదిలోకి వెళ్ళి చూశాడు.

ప్రక్కంతా నలిగివుంది. పండిన చేనులో బలిసిన ఎద్దుల్ని వదిలితే ఎంత కంగాళిగా, దున్నేసినట్టు, అస్తవ్యస్తంగా వుంటుందో — అలా.

వెనక చప్పుడై గిరుక్కున తిరిగిన కృష్ణశర్మ మాధురిని చూశాడు.

ఒక్క క్షణంలో ఆమె ముఖంలో కలవరం— నిరాశ... కోపం...

క్షణంలో వెయ్యో వంతు వరకే ఆ భావం. నవ్వుతూ అంది వెంటనే తేరుకుని.

"అరే! ఎంత సేపయింది వచ్చి... ఆ అవధానిని పంపించి వస్తున్నాను".

అనుమానం అంతా మంచులా కరిగిపోయింది కృష్ణశర్మకు.


మాధురి తనదే!

మాధురి మీద తన దురాలోచనలు ఓ భ్రమ.

స్నానం చేసి భోజనం చేసి నిద్రపోయాడు కృష్ణశర్మ.

ఎంతో ఫ్రెష్‌గా వుంది.

ఎవరో తలుపు మీద తట్టారు— మెల్లిగా.




లేచి తలుపు తీశాడు.

అవధాని...

తనని చూడగానే కొంచెం కంగారు!

"మాధురి గారు... రమ్మన్నారు..."

తలుపులు పూర్తిగా తీసి దారి ఇచ్చాడు. లోపలికి వెళ్ళాడు.

కొన్ని నిమిషాలు నిశ్శబ్దం...

కృష్ణశర్మ కుతూహలంగా వెనుకే వెళ్ళాడు. అవదాని మాధురి దగ్గరగా... అతి దగ్గరగా వున్నాడు.

వాళ్ళ శరీరాల మధ్య గాలి పోయేంత సందు కూడా లేదు.

"ఏమిటే మాధురి... పని వాడితో అంత దగ్గరగా..." అనబోయి ఆగాడు.

హఠాత్తుగా గుర్తుకొచ్చింది. ఈ అవధాని మీద కొన్ని కథలు ప్రచారంలో వున్నాయి. డాక్టర్ పరాంకుశం ఇంట్లోవుంటూ డాక్టర్ భార్య పరాశ్ మణితో... ఆర్‌పిఎఫ్ సర్కిల్ ఆనందం భార్య సరస్వతితో..."

కాని... మాధురి... ఉహూ... అలాటిది లేదు...

కుమ్మరి పురుగులా తొలుస్తూ వుంది అనుమానం..

రాత్రి నిద్రపట్టలేదు కృష్ణశర్మకు.

పలవరంగా అనిపించింది... టెంపరేచర్ తగిలింది. సాయంత్రానికి వళ్ళు ప్రేలిపోయేటట్టు జ్వరం.

రెండురోజులైనా తగ్గలేదు.

డిస్ప్రిన్, ఇనిసిడాల్, కార్బనేట్ మిక్చర్... తీసుకున్నా జ్వరం తగ్గలేదు.

మగతగా వున్నా కృష్ణశర్మకు తెలుస్తోంది అవధాని ఇంట్లో తిరుగుతున్నట్లు.

మృగంలాటి అవధాని, మాధురిని భయపెడుతున్నాడా? వాళ్ళిద్దరికీ... చఛ... అనుమానమే... వుంటే అవధానిని చంపాలి... వెధవని... మరి మాధురి... తనదేం పాపంలేదు. ఏం చేస్తుంది అబల... కాదు.. తన

సహకారం లేకుండా అవధాని వెధవ ఏం చెయ్యగలడు.

అవధాని మిల్రిటే హోటల్లో కక్కా ముక్కా తింటాడు.

బహుశా మాధురికి తినిపిస్తున్నాడా?

తియ్యటి పాయసం తిన్న నోటికి చికెన్ బిరియానీ, మటన్ ఫ్రై థ్రిల్లింగ్‌గా వుంటుందా!

సున్నితంగా శృంగారం చేసే తవకవ్వా మృగంలా మోటుగా రాక్షసుడిలా వుండే అవధానంటే మాధురికి ఇష్టమా...

ఉండదు... ముమ్మాటికీ... ఏమో... ఉండొచ్చు. ఎలా తెలుస్తుంది. తెలుసుకోవాలి. అడిగితే? చెప్పకపోవచ్చు... ఆడదాని అంతర్యం కంచుకోటలా దుర్భేద్యం...

అలా తెలుసుకునే అవకాశం తనకు కలుగుతుందని కృష్ణశర్మ అనుకోలేదు. ఒక అద్భుతం జరుగబోతోందని అతనికి తెలియదు.

పదిహేను రోజులు గడిచినా కృష్ణశర్మ జ్వరం తగ్గలేదు.

ఆరోజే బ్లడ్ టెస్ట్, మీడియా కల్చర్ చేయించమని డాక్టర్ సలహా ఇచ్చాడు.

రక్తం సేంపుల్సు పట్టుకెళ్ళాడు, లేబరేటరీ అసిస్టెంటు.

"బ్లడ్ టెస్టు టిసి, డిసి సాయంత్రానికి తెలుస్తుంది. బ్లడ్ కల్చర్ మన దగ్గరలేదు. అది ఐపిఎమ్‌లో చేస్తారు. నాలుగయిదు రోజులు పడుతుంది. బాక్టీరియా, వైరస్ గ్రోత్ కనుక్కుని ఐసోలేట్ చెయ్యడానికి..." అన్నాడు వెడుతూ.

కృష్ణశర్మ ట్రీట్‌మెంటులో తేడా లేదు.

రోజురోజుకీ చిక్కి సగమవుతున్నాడు. శారీరక రుగ్మత. ఆపైన అవధాని రాకపోకలు.

అనుమానం.

నివృత్తి అయ్యేదెలా...

ఆరోజు రాత్రి...

నిద్రపోతున్న అతడు ఉలిక్కి పడి లేచాడు.

గొంతు, గుండె, కడుపు మండిపోతున్నాయి. ఫాను ఆగిపోయింది. ఆపేశారు.

"దాహం..." అరిచాడు కృష్ణశర్మ.

ధ్వని గుండెదాటి రాలేదు. గొంతు దాటి రాలేదు.

దాహంతో నాలుక పీక్కుపోతూవుంది.

యాతన... నరక యాతన.

పదడుగుల దూరంలో నీటి కూజా... టేబులు పైన.

లేవలేడు. కూర్చోలేడు... నడవలేడు.

దాహం... గొంతులో, గుండెలో, కడుపులో నిప్పు పెట్టినట్టు కణకణలాడే కుంపటిలా మంట...

గొంతు చించుకుని అరిచాడు.

"మాధురీ... దాహం... నీళ్ళు... నీళ్ళివ్వవా?..." మాట పెదవి దాటిరాలేదు...

శరీరం గాలిలో తేలుతున్నట్టు ప్రాణం పోతూవున్నట్టు భావన...

అయ్యో! చచ్చిపోతున్నాను... ఎలా...?

మాధురి ఏమవుతుంది. తన వుద్యోగం ఆమెకిస్తారా? తన ఇల్లు, పొలం... మాధురి తలకట్టు తీసేస్తారా? తెల్ల చీరె కడతారా? అయ్యో ఎంత ఘోరం? మాధురీ!

కళ్ళు మూతలుపడ్డాయి కృష్ణశర్మ...

తెలిసీ తెలియని మగత... సుషుప్తి!

జాగృతా!

చల్లటి నీరు గొంతు తడుపుతోంది—

గుండె, గొంతు, కడుపు చల్లబడుతున్నాయి.

హాయిగా... చల్లగా...

కళ్ళు తెరిచి చూశాడు.

ఆశ్చర్యం.

ఎవరూ నీళ్ళివ్వలేదు!

తను మంచం మీద నుంచి లేవలేదు!!

తల ప్రక్కకిపెట్టి చూశాడు.

ఎవరో కూజాలో నీళ్ళు వంపుకుని తాగుతున్నారు?

ఒక్కొక్క గుక్క తాగుతున్నారు!


మరో గ్లాసు!

ఎవరు?

వెనక్కు తిరిగారు— అచ్చు తనలాగే! తనే నీళ్ళు త్రాగాడు.

లేవలేని తను ఎలా వెళ్ళాడు!

మంచు విడిపోయి, అగ్నిగుండంలాటి సూర్యబింబం కనపడింది.



## ఆప్యాయం

"అమ్మగారూ అలా వున్నారేటండీ?" అడిగింది పనిమనిషి.

"ఇవాళ నాలుగు సభల్లో మాట్లాడవలసి వచ్చిందే. అందుకు గొంతు నొప్పి జాస్తిగా వుంది—"

"అయితే గొంతు పిసకమంటారామ్మా?" ఆప్యాయంగా అడిగింది.

—సిరిసిల్లా రశీద్ శిక్షక్
(బీబీపేట)

కృష్ణశర్మకు అర్థమైంది.

అది తన ఆత్మ! తన శరీరంలో అంతర్లీనంగా వుండే తన ఇమేజ్! ప్రతి రూపం.

దాహంతో తట్టుకోలేని శరీరం, తన ప్రతి రూపాన్ని అందుకు పంపింది.

అప్పుడు హఠాత్తుగా ఆలోచన వచ్చింది కృష్ణశర్మ! ఎందుకో తెలియదు...

తనకి మాత్రమే ఈ అవకాశం!

ఆత్మతో చూడగలడు, త్రాగగలడు... బహుశా తినగలడు.

శరీరం చిక్కినా, శృక్కినా, చెక్కుచెదరని ఆత్మతో తను చేయవలసిన పనులు చెయ్యాలి.

తను రోగంతో పోతే!

మాధురి అనాథ కాకూడదు!

విల్లు రాసి వుంచాలి.

తను అనుకున్నవి ఆత్మకు తెలుస్తుంటాయి కాబోలు




పూనా... విల్లింగ్‌డన్ స్పోర్ట్స్ జర్స్ క్లబ్.... ఆర్మీ కాంటీన్‌లో అసిస్టెంట్ మేనేజరుగా... కేవలం నెలకి రూ.36/-ల జీతంతో జీవితంలో మొదటిసారిగా ఉద్యోగంచేసిన మహానటుడు ఎవరో తెలుసా...?

బొంబే షరీఫ్‌గా పేరున్న దిలీప్‌కుమార్.

—వింజమూరి కృష్ణమూర్తి

## ఫస్ట్ జాబ్





## మారాం

"నేను రవి వాళ్ల కాన్వెంట్‌లో చేరతాను మమ్మీ" అంటూ మారాం చేశాడు చింటూ.

"ఎందుకు? నీ కాన్వెంట్‌లో బాగానే చెప్తున్నారుగా?"

'!కానీ, మా డ్రెస్‌కన్నా వాడి యూనిఫాం డ్రెస్సే బావుంటుంది అందుకని..."

—జి.లలిత (ఒంగోలు)

కుర్చీలో కూర్చుని వ్రాస్తోంది.

"నా ఆస్తి అంతా మాధురికి చెందాలి. ఇది నా ఆఖరి వీలునామా...

అబ్బే... అలా కాదు.. మాధురిని ముందు చూడాలి... తలుపు తీసిలేదు. అది అడ్డుకాదు.

కృష్ణశర్మ అవతలవైపు వెళ్ళగలుతున్నాడు... బయట గడియవేసి వుంది?

ఎందుకు?

నెమ్మదిగా కృష్ణశర్మ పడకగది వైపు వెళ్ళాడు.

తలుపు వోరగా వేసివుంది.

పట్టపగలులా ట్యూబ్‌లైటు వెలుగుతోంది.

అక్కడి దృశ్యం చూసి ఆవేశంతో, సంభ్రమంతో నిలబడిపోయాడు కృష్ణశర్మ!

ఆశ్చర్యం—కోపం

నయాగరా నిర్ఝరంలా హోరుమని ఘోషిస్తూ దూకుతోంది.

మైదానంలాటి డబుల్ బెడ్!

దాని మీద నగ్నంగా మాధురి.

మేలిమి రంగు ఛాయలో, బంగారు తీగలా.

నల్లటి జుట్టు, చంద్రబింబాన్ని మూసినట్టు ఆమె ముఖాన్ని మూస్తోంది.

చిరు చెమటతో తడిసిన నుదురు.

కళ్ళు చెమ్మగిల్లి కాటుక రేఖలు వెడల్పయ్యాయి.

ఎరుపెక్కిన బుగ్గలు.

నిక్కపొడుచుకుని తేనెరంగులో నిలబడ్డ స్తనాగ్రాలు.

నున్నటి, గట్టి పొత్తికడుపు మంచులోయలా జారుడుగా!

నిండుగా ప్రవహించేనది రెండుపాయలుగా విడిపోయినట్టు— బరువైన తొడలు.

సన్నగా, తృప్తిగా వణుకుతున్న పెదాలు. కాలి బొటన వేళ్ళు.

కృష్ణశర్మ మాధురి శరీర పుస్తకాన్ని అంత క్షుణ్ణంగా, దగ్గరగా నిశితంగా చూడలేదు— ఎప్పుడూ.

అవధాని ప్రక్కనే వున్నాడు. తుమ్మ మొద్దులా గట్టిగా పాషాణంలా.

పసిమి ముద్దలో, నల్లటి—పెద్ద మేకు దిగవేస్తే ఎలా వుంటుంది?

ఆ బంగారానికే అవమానం!

కాని! కాని!

బంగారంలాటి మాధురి, తన్మయతతో, ఆత్మీయతతో మరీ... మరీ... అవధాని దగ్గరవుతోంది. మరీ మరీ అడుగుతోంది... రా... రా... ఇదా నీ అసలు రూపం.

"మాతా పితృ విరోధాయ హిరణ్యాయ నమో నమః..."

బంగారం విరోధాన్ని తెస్తుంది.

బంగారంలాటి భార్య దుఃఖాన్నిస్తుందా!

గిరుక్కున వెనక్కు తిరిగాడు కృష్ణశర్మ.

మంచం మీద తన శరీరాన్ని చూశాడు.

అసహ్యంతో, జుగుప్సతో, ఎందుకీ శరీరం! ఇది ఇలాగే శిథిలమవనీ... చిక్కి శల్యమవనీ... జీర్ణించి పోనీ... అప్పుడే ఆలోచన వచ్చింది— కృష్ణశర్మకు. టేబులు మీద పండ్లు కోసే కత్తి! అదే ఈ సమస్యకు పరిష్కారం!!

* * *

తెల్లవారింది!

కృష్ణశర్మకు మెలకువ వచ్చింది.

బాత్‌రూంలో నీళ్ళచప్పుడు.

అవధాని వున్నాడా? వెళ్ళిపోయాడా?

లేవడానికి చేసిన ప్రయత్నం వృధా అయింది.

నిశ్చలంగా పడుకున్నాడు. కళ్ళు మూసుకుని ప్రయత్నం చేశాడు.

సులభంగా లేవగలిగాడు.

తలుపుగుండా బయటకు వచ్చాడు.

బాత్‌రూం తలుపులు తెరిచే వున్నాయి.

మాధురి స్నానం చేస్తూవుంది.

పీటమీద కూర్చుంది.

సబ్బుతో వళ్ళంతా రుద్దుతున్నాడు— ఎవరు! బ్రాహ్మీ చిరుచీకటిలో కలిసిన అవధాని. తన్మయత్వంతో మాధురి.

తమకంతో ఆమె శరీరాన్ని తాకుతూ... అలా ఎంతసేపో! ముసిరి ముసిరి గాలివాన అయింది!

కురిసిన మేఘం తృప్తిగా వెళ్ళిపోయింది.

నేల సెలయేరయింది.

కృష్ణశర్మ ఒక నిర్ణయానికొచ్చాడు.

మూడురోజులు గడిచాయి.

బ్లడ్ రిపోర్టులు వచ్చాయి. కల్చర్ రిపోర్టు రాలేదు.

డాక్టరు మందులు మార్చాడు— బ్లడ్ రిపోర్టునుబట్టి "నాకీ మందులతో అవసరంలేదు..." అనుకున్నాడు కృష్ణశర్మ.

కాగితం మీద ఇలా వ్రాశాడు.

"పోయే ముందు నావి రెండు కోరికలు. నా ఆస్తి మాధురికివ్వాలి. తనకి తగిన ఉద్యోగం రైల్వే ఎలాగూ ఇస్తుంది. రెండు అవధానితో మాధురికి వివాహం జరిపించాలి. ఎందుకు అని ప్రశ్నించవద్దు... నా ఆఖరి కోరికలు ఇవే..."


కాగితాన్ని తల దిండు క్రింద పెట్టాడు.

మాధురిని దగ్గరగా పిలిచాడు.

"రేపటితో నా జబ్బు తగ్గిపోతుంది... గుడ్‌బై..."

మాధురికి అర్థం కాలేదు.

కృష్ణశర్మ వుద్దేశం ఆమెకి తెలుస్తే, ఆ మాటల్లో






నాగార్జున నటించిన 'చైతన్య' చిత్రం విడుదలకు ముందు 'ట్రయిలర్'ని రాష్ట్రమంతటా రిలీజ్ చేసారు.

ముందు 55 ప్రింట్లు విడుదలచేసి జనాదరణను చూసి మరో 10 ప్రింట్లు ట్రెయిలర్స్ రిలీజ్ చేసారట.

నాగార్జున నటించిన ఒక చిత్రానికి 'ట్రయిలర్'ను రిలీజ్‌చేయడం ఇదే మొదటిసారి. అంతేకాదు, ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఈ చిత్రానికి తొలిసారిగా డైలాగ్స్ వ్రాసారు.

—బి.వి.జగన్మోహన్రావ్

### తొలిసారి

అంతరార్థం తెలిసేది.

ఆఖరిసారిగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

అస్తిపంజరం చేతుల్లాంటి కృష్ణశర్మ చేతుల్లో మెత్తని మృదువైన మాధురి చేతులు నిలబడలేదు.

తనివి తీరా మాధురిని చూశాడు.

'ఈరోజు రాత్రికే ప్రయాణం. నా ఆఖరి ప్రయాణం'

* * *

రాత్రయింది.

అచేతనంగా పడి ఉన్న కృష్ణశర్మ కళ్ళు తెరిచాడు.

"ఆ చాకుతో నా గుండెలో బలంగా పొడు... నేస్తం.,.. నా నీడా... నా ఆత్మా! ఆ తర్వాత నీకు నా నుంచి విముక్తి... అని గొణుక్కున్నాడు.

తన ఆత్మతో తన శరీరాన్ని ఛిద్రం చేయించుకునే మొదటి వ్యక్తిని నేనే కావచ్చు".

కళ్ళు మూసుకుని నెమ్మదిగా అన్నాడు.

"కృష్ణశర్మ! లే... లే... టేబులు దగ్గరకు వెళ్ళు... కత్తి చేతుల్లోకి తీసుకో... ఈ శరీరం దగ్గరకు రా... బలంగా, ఈ బలహీనమైన గుండెలో పొడు..." కళ్ళు తెరిచాడు.

కృష్ణశర్మ, శరీరం విడిచాడు. టేబులు దగ్గరకు వెళ్ళాడు.

అంతే...

తర్వాతేం జరిగిందో తెలియలేదు.

అంతలోనే లోయలో నిరాధారంగా పడిపోతున్న అనుభూతి!... నిర్జీవ, నిబిడాంధక ఝరీ ప్రవాహంలో అంతులేని ప్రయాణం.

* * *

భళ్ళున తెల్లవారింది.

ఏదో గొడవ జరుగుతోంది.

ఎంతో మంది గుమిగూడినట్టు నడుస్తున్నట్టు శబ్దాలు.

"కృష్ణశర్మ కళ్ళు తెరిచాడు.

చటుక్కున గుండె మీద చెయ్యివేశాడు.

అక్కడ కత్తిలేదు.

ఆత్మమోసం చేసిందా?

తలుపు తెరుచుకుని ఎవరో వచ్చారు.

ఖాకీ యూనిఫారాలు.

పోలీసులు!

వీళ్ళెందుకు వచ్చారు!

రాత్రి మీ ఇంట్లో అవధానిని ఎవరో చంపేశారు!

కత్తి గుండెలో దిగబడింది.

"అ... " అని లేవబోయాడు కృష్ణశర్మ కదలలేకపోయాడు.

"మీరు లేవకండి... మీకు రాత్రి ఏమైనా చప్పుళ్ళు వినిపించాయా!..."

"నాకు నిద్రపట్టేంది... నాకు... నిద్ర పట్టేంది..."

నూతిలో నుంచి వచ్చే స్వరంలా వున్న ఆ శబ్దం పోలీస్ ఇన్స్పెక్టర్ చెవులకు సోకలేదు.

"ఆల్‌రైట్... మీరు పడుకోండి..." బయటకెడుతూ అన్నాడు ఇన్స్పెక్టర్ "తలుపులు లోపలనుంచి వేసి వున్నాయి. ఎవరూ రాలేదు బయటనుంచి ఒకడు జబ్బు మనిషి లేవలేడు!

ఇక మిగిలినది— ఒక ఆడ... ఒక మగ... మగాడు చచ్చాడు... సో..."

"అవును ఇది ఓపెన్ అండ్ షట్ కేస్..." ఇంకో పోలీసు అధికారి అన్నాడు.

"దాని పేరేమిటి? మొగుడు ఇరవై రోజులనుంచి జబ్బుపడి వుంటే ఇక్కడ అవధాని ఏం చేస్తున్నాడు..."

"తోడు... మగ తోడు..." వ్యంగ్యంగా అన్నాడు. భళ్ళున నవ్వాడు" రెండో అధికారి.

ఆరోజే కృష్ణశర్మను రైల్వే హాస్పిటలుకు తరలించారు.

క్షణాల్లో, నిమిషాల్లో, గంటల్లో, రోజుల్లో ఒక్కసారి కూడా వదలకుండా వేధిస్తున్న ప్రశ్న!

తనను చంపమంటే ఇలా ఎలా జరిగింది? అవధానిని చంపిందేం?

పది రోజుల తర్వాత కృష్ణశర్మ నెమ్మదిగా నడుచుకుంటూ హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చాడు, నెమ్మదిగా అతి నెమ్మదిగా...

ఇంట్లో తమ్ముడూ, అమ్మా... నాన్న...



గొప్పలు

"మా నాన్న పెద్ద డాక్టర్... వైద్యం చేసి వేలమందిని బ్రతికించాడు..." గొప్పగా చెప్పాడు గోపి.

"మా నాన్నకూడా చాలా పెద్ద డాక్టరే... వైద్యం చేయకుండానే లక్షలమందిని బ్రతికించాడు..." తాపీగా చెప్పాడు కృష్ణ.

—పి.రఘు (దూది వెంకటాపురం

"బాబూ ఇంత జరిగినా ఉత్తరం వ్రాయలేదేం"

* * *

గౌహతి మెయిల్లో కూర్చున్న కృష్ణశర్మకు "ఇది ఎలా జరిగిందన్న" ప్రశ్నకు సమాధానం దొరకలేదు.

"పెళ్ళయి పట్టుమని ఆర్నెల్లుకాలేదు... కాపురం పెట్టి మూడు నెలలే కదా... ఇంతలో ఇలా జరిగింది..."

తల్లి కళ్ళు తుడుచుకుంటూ అంది.

"అవును" సరిగ్గా ఈరోజుకు మూడు నెలల తొమ్మిది రోజులు.

రైలు నెమ్మదిగా బయలుదేరింది.

కృష్ణశర్మకు తెలీదు.

ఆత్మ శరీరాన్ని చంపదు. ఆత్మ శరీరాన్ని కాపాడుకుంటుంది. తన గృహాన్ని తనే ధ్వంసం చేసుకోదు ఆత్మ...

అందుకే— అలా అయింది. *

---



అకారం

ఈ రోజున దివ్యభారతిపట్ల ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు.

ముందు హిందీ చిత్రసీమనుంచి సరైన ఆహ్వానాన్ని పొందలేకపోయిన దివ్యభారతి ప్రస్తుతం డజనుకిపైగా హిందీ చిత్రాల్లో ఛాన్సులు కొట్టేసింది.

తొలి హిందీ చిత్రం 'విశ్వాత్మ' (రిలీజ్ కాలేదింకా)లో నటించినందుకు దివ్యకి ఇచ్చిన పారితోషికం 50 వేలనట

అలాగే 'బొబ్బిలి రాజా'కి గాను 30 వేలేనట.

మరిప్పుడు ఆమె రెమ్యునరేషన్ 'ల'కారాల్లోనే ఉంది!

—వి.వి.జగన్మోహన్‌రావ్

